## ముఠా గోపాల్‌ను గెలిపించండి..

- బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జయసింహ



బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జయసింహ సమక్షంలో పార్టీలో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు, మహిళలు

ముషీరాబాద్, నవంబర్ 19 : రాంనగర్ డివిజన్‌కు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. హరినగర్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జయసింహ వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం జయసింహ మాట్లాడుతూ బీఆర్ఎస్ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నదన్నారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్, నాయకులు ఇంద్రసేనారెడ్డి, ఎర్రం శేఖర్, నీలా దేవి, సంపూర్ణ తదితరులు పాల్గొనగా సీహెచ్ నర్సింగ్, విజయ్, మోసిన్, హమ్మద్, ఇంతియాజ్, మహిళలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించండి..

- బీఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ • అడిక్‌మెట్‌లో జోరుగా ప్రచారం



అపార్టుమెంట్ వాసుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ముషీరాబాద్ అభ్యర్థి, ఎమెల్యే ముఠా గోపాల్



దళిత నాయకుల సమావేశంలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్, ముఠా జయసింహ

ముషీరాబాద్, నవంబర్ 19: ప్రజా హితం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని బీఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అడిక్‌మెట్ డివిజన్ మెట్రో రెసిడెన్సీ వాసులతో సమావేశమైన ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సమస్య పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న తనకు మరోమారు అవకాశం ఇస్తే బస్తీలు, కాలనీల్లో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికలప్పుడు నియోజకవర్గానికి వచ్చేపోయే నాయకుల మాయ మాటలు నమ్మవద్దని, పని చేసేటోళ్లు ఎవరో గమనించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుకు ఓటు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు,నాగేశ్ ముదిరాజ్, ముఠా జయసింహ, బి.శ్రీనివాస్ రెడ్డి, కె.సురేందర్, శ్యామ్‌సుందర్, జెల్ల భిక్షపతి, బొట్టు శ్రీనివాస్, సయ్యద్ అస్లాం, మెట్రో రెసిడెన్సీ, వాయిస్ విద్యానగర్, రాంనగర్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, ఉపాధ్యక్షుడు రాజమహేందర్‌రెడ్డి, కిశోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ముషీరాబాద్, రాంనగర్ డివిజన్లలోని పలు చర్చిల్లో ఆదివారం ముఠా గోపాల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మేదరబస్తీలో మేదర సంఘం హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్, నాయకులు శ్రీధర్‌శర్మ, శ్రీపతి, శంకు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం..

చిక్కడపల్లి : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గాంధీనగర్ చర్చిలో ఆదివారం ముఠా గోపాల్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వమే క్రైస్తవుల సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. భారీ మెజార్టీతో తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, నాయకులు ముఠా నరేశ్, రవి,పున్న సత్యనారాయణ, బొట్టు శ్రీను, అజయ్‌ముదిరాజ్,అశోంక్, దినేశ్, జహంగీర్, పాస్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

**Format C-1**

(for Candidate to publish in Newspapers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **MUTA GOPAL** H.No.1-1-16/1/9, Jawahar Nagar, RTC X Roads, Musheerabad, Hyderabad- 500020.

Name of the political party: **"BHARAT RASHTRA SAMITHI"**

(Independent candidate should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY- 2023**

*Name of Constituency: **57 – MUSHEERABAD**

**I, MUTA GOPAL** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of the Court | Case No and dated | Status of Case (s) | Sections (s) of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL | NIL (There are no cases pending against me) |

**(B) Details about cases of conviction for criminal Cases**

| Sl. No. | Name of the Court & date(s) of order (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| N/A | N/A | N/A | N/A |

* In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in the place of name of constituency

Sd/- **MUTA GOPAL**

Signature of Candidate

## దళితుల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల సక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో బీఆర్ఎస్ దళిత నాయకుల సమావేశంలో ముఠా గోపాల్ మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలతోపాటు దళితుల సంక్షేమానికి ఎంతో కృషిచేశానని చెప్పారు. ఎన్నికల ఇన్‌చార్జి,ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా బలపడటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకాన్ని అమలు చేసిందన్నారు. దళితులందరూ బీఆర్ఎస్‌కే మద్దతు ఇస్తున్నారని, ముఠా గోపాల్‌ను గెలిపించాలని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, బీఆర్ఎస్ దళిత నాయకులు వై శ్రీనివాస్, శ్యామ్, గోపి, శ్యాంసుందర్, వివేక్, శ్రీకాంత్, జీవై గిరి పాల్గొన్నారు.

## ముషీరాబాద్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం

- బీఆర్ఎస్ యువజన నాయకుడు రవీంద్ర కోక

కవాడిగూడ/చిక్కడపల్లి, నవంబర్ 19 : ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మఠా గోపాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని పార్టీ నగర యువజన నాయకుడు రవీంద్ర కోక అన్నారు. ఆదివారం భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలీ కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రీనివాస్(జగన్) ఆధ్వర్యంలో రవీంద్ర కోక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటేసి ముఠా గోపాల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఉమా మహేశ్, రాజేశ్, రామగౌడ్, వినోద్, విజయ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నది. ఆదివారం రాంగనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో బీఆర్ఎస్ నాయకులు,కార్యర్తలు ప్రచారం చేశారు. మన్నే దామోదర్‌రెడ్డి, బబ్లూ, కిషన్ రావు, నాగభూషణం, భగత్, జనార్దన్, రమేశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, కృష్ణ, తమిళ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రవీంద్ర కోక

అదేవిధంగా గాంధీనగర్ డివిజన్‌లోని బాలాజీ ఇంద్రప్రస్థ అపార్ట్‌మెంట్‌లో ప్రచారం చేశారు. పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, భాస్కర్, ఉమ, కృష్ణ, రాము, సురేశ్ పాల్గొన్నారు.



మేదరబస్తీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత పుట్ట లక్ష్మణ్, కార్యకర్తలు – ముషీరాబాద్



గాంధీనగర్‌లో ప్రచారం చేస్తున్న శ్రీనివాస్ గుప్తా, తదితరులు